# పరావర్తనం

సాహిత్య వ్యాసాలు

రాపోలు సీతారామరాజు



Paraavartanam

*An Anthology of Literary Essays*

by **Rapolu Seeta Rama Raju**

Cell : +27 72 774 7549

Email : rsrraju@gmail.com

© Writer

Cover Design :

First Edition : March 2022

For Copies : Rapolu Seeta Rama Raju
Saroor Nagar
Hyderabad

Palapitta Books
16-11-20/6/1/1
403, Vijayasai Residency
Saleem Nagar, Malakpet
Hyderabad - 500 036
Cell: 9848787284
palapittabooks@gmail.com

Navachetana, Prajasakti, Navatelangana,
Navodaya Book Centers

Printed at : Karshak Art Printers
Vidyanagar
Hyderabad

Price : Rs. 150/-

# వ్యాసక్రమం

1. జీవనానుభవ కవితాసారం 'వృద్ధోపనిషత్'..........................19
2. చింతనాత్మక కవిత్వం 'తీగలచింత'..................................22
3. మనసులను మెలిపెట్టే 'నీడల దృశ్యం'..............................26
4. విల్సన్‌రావు 'దేవుడు తప్పిపోయాడు'లో మానవీయ మూలాలు.........36
5. సామాజిక వేదనల ధిక్కారపత్రం 'ఇదీ వరస'........................40
6. మానని గాయాల సంవేదనే 'నీటిదీపం'..............................44
7. కవిత్వయవనికపై అస్తిత్వ సంతకం...................................48
8. అతని కవిత్వం ఒక నిరలంకారపద్యం................................51
9. 'ప్రపంచీకరోనా' ఎన్. గోపి ఆర్కైవ్స్ కవిత్వం........................56
10. కవితాసేద్యపు బావుల్లో మోటబొక్కెన మల్లారెడ్డి కవిత్వం..............59
11. మనస్సును ఉత్తేజితం చేసే కవిత్వ శ్వాస 'కొత్త వేకువ'.............63
12. ఆత్మఋతువు తొడిగే చిగురు భాష 'కాలం వాలిపోతున్నవైపు'........68
13. జీవన వాస్తవికతకు ప్రాధాన్యమిచ్చిన 'ఇన్నాళ్ళ మౌనం తరువాత'......73
14. బాధితుడి హృదయావిష్కరణే నస్రీన్ 'జఖ్మి'.........................78
15. మనిషిని పద్యం చేసిన 'మెట్టా'.....................................83
16. కాలంతో నడుస్తున్న కవి దామెర రాములు...........................87

17. కవితాకాశంలో 'వెన్నెల' సంతకం....................................92
18. ఒంటరి చలిరాత్రుల విరహ వేదన 'పరాధీన'.....................98
19. వెల్లివిరిసిన కవితాకాశం ఉప్పల పద్మ కవిత్వం...................101
20. సంఘర్షణకు సాంత్వన వాక్యం గౌతమ్ 'అనర్ఘ్య' .................105
21. రసావిష్కృత విమర్శ రఘు 'సమన్వయ'...........................108
22. మేలిమి సాహిత్య వ్యాసాల 'కుందెన'..............................114
23. వర్తమాన కవితాదృశ్యాలు శ్రీనివాస్ నానీలు.....................117
24. వ్యంగ్యాత్మక కవిత్వ చికిత్స 'కోవిడ్ నానీలు'........................121
25. కవిత్వ భాషలో సాంకేతిక జీవితాన్ని చిత్రించిన నానీలు.............125
26. తెలంగాణ చారిత్రాత్మక ప్రేమకథాత్మక నవల 'ఒక నజియా కోసం'...130
27. తెలంగాణ సాహిత్య వైభవ గీతాలు..................................133
28. తెలంగాణ చరిత్రను కొత్తచూపుతో చూడమంటున్న 'రాచకొండ'....141
29. చాటుపద్య చమత్కారి వేములవాడ భీమకవి.....................146

# చింతనాత్మక కవిత్వం 'తీగలచింత'

*"కొంతదూరం ప్రయాణించాక నువ్వు తుడిచేసిన*
*చీకటి నీ వెనకాల బూడిదకుప్పలా పడి ఉంటుంది*
*అంతా వెలుతురు*
*ఆ వెలుతురులో నువ్వు*
*కవిత్వానికి రంగులు పూస్తావు"*

అట్లాంటి వెలుతురులోనే, ఆ జీవన స్వారస్యంతోనే యాకూబ్ ఇప్పుడు కవిత్వం రాస్తున్నాడు. కవిత్వంపై అవ్యాజమైన ప్రేమను కనబరుస్తున్నాడు. కవిత్వమై సంచరిస్తున్నాడు. తానే చెట్టై కవిత్వపు కోయిలల్ని కూయించాలని కలవరిస్తూ, పలవరిస్తూ రాత్రి నిద్రలో కలకంటున్నాడు. జీవనోద్యమంలా కవిసంగమాన్ని నడుపుతున్నాడు. కవిగా తెలుగు సాహిత్యలోకానికి చిరపరిచితమైన యాకూబ్ తాజా కవితాసంపుటి 'తీగలచింత'.

అనాదిగా మనిషి చింతనాపరుడు. ఆ చింతనతోనే వికాసం చెందుతూ మహావృక్షంలా ఎదిగాడు. ఎదుగుతున్నాడు. ఎదుగుతూనే ఉంటాడు. అదొక నిరంతర నిర్విరామ ప్రక్రియ. వేలయేళ్ళ ఆ చింతనాస్రవంతిలో ఇప్పుడు యాకూబ్ కూడా తనదైన చింతనని కవిత్వంగా వినిపిస్తున్నాడు. కాలగతిని, సామాజికగతిని కవి తప్పించుకోలేడు. వాటిని వదిలేసి కవిత్వం రాస్తే అది నేల విడిచిన సామే అవుతుంది. యాకూబ్ కూడా తను కదిలివచ్చిన జీవితం గురించి, తను జీవిస్తున్న సమాజపరిస్థితుల గురించి చింతన చేశాడు. ఆ చింతనాఫలితమే 'తీగలచింత'. ఇందులో మొత్తం చింతనే. అది వైయక్తిక, తాత్త్విక చింతన కావచ్చు లేదా సామాజిక చింతన కావచ్చు. కానీ రెంటినీ సమానంగా పలికించిన కంఠస్వరం యాకూబ్ ది. అస్తిత్వ సంక్షోభం, అభద్రత, సామాజిక సంక్లిష్టతలను కవిత్వీకరించే ఒక సంవేదనాభరితుడైన కవిగా యాకూబ్ ఇందులో కనిపిస్తాడు.

ఈ 'తీగలచింత' లోలోపల ప్రపంచాల కలబారిన తీగ. ఆధిపత్యాలు, అన్యాయాలు, మతవివక్షలు ఇలా సమస్త జాడ్యపు కొమ్మలను ఒక్కొక్కటిగా నరికాక కొత్తచిగుళ్ళొస్తున్న చెట్టులాంటి మనిషికి అల్లుకుంటున్న తీగ. శతాబ్దాలుగా ఆత్మగౌరవం కోసం తపిస్తున్న మనిషి లోతుల్లోకి సునాయాసంగా ప్రవేశించి మనిషిలో కలసిపోయిన తీగ. అక్షరాలలో అక్షరాలుగా కలగలిసి, అల్లుకున్న చోటల్లా కవిత్వమైన తీగ. ఈ తీగ కవిత్వాన్ని పూలుగా పూస్తుంది. మానవత్వాన్ని పరిమళింపజేస్తుంది.

'తీగలచింత' తెరిచి చూడగానే...ఎన్నో జీవితాలు, ఎన్నెన్నో కాలపు గీతల్ని మోస్తూ మోస్తూ విలవిలలాడిన కవితల మధ్యన కవి మథనపడుతూ ఉండడం చూస్తాం. కాలాన్నంతా ధారపోసి తెచ్చుకున్న సంపదలా ఆ కవితల మధ్యన తనో కవితైపోవడం గమనిస్తాం.

*"ఎంత వెతికినా నాకు నేనే దొరకని*
*ఒక వింత సందిగ్ధంలో*
*ఇంకేదో ఉండాలి ఇక్కడ అనుకుంటూ*
*ఎప్పట్నుంచో వెతుకుతూనే ఉన్నాను"*

యాకూబ్ వెతుకులాట అంతా ఇదే. ఆ వెతుకులాటలోంచే సారవంతమైన కవిత్వాన్ని పండిస్తున్నాడు. మనిషి కాలికి బలపం కట్టుకుని ఎంత దూరం నడిచినా తను వేసిన మొట్టమొదటి అడుగే నిజమైనదనే జీవనసత్యాన్ని ప్రతిపాదిస్తున్నాడు. మనిషి కన్నీటికి సరైన అర్థాన్ని, అతని పెనుగులాటలోని తాత్త్వికార్థాన్ని, వేసే ప్రతి అడుగుకూ సారాంశాన్ని అక్షరమే అవగతం చేయిస్తుందని బలంగా నమ్ముతున్నాడు. పురాజ్ఞాపకాలను తవ్విపోస్తూ కాలపు ఆత్మకథను ఆవిష్కరిస్తున్నాడు. బతికున్నప్పుడు మనిషిని క్షణమాత్రం కూడా పట్టించుకోకుండా చనిపోయాక బోలెడంత సమయాన్ని, దుఃఖాన్ని కేటాయించే పారడాక్స్‌ని తేటతెల్లం చేస్తున్నాడు.

*"ఎన్నేళ్ళు నువ్వీ పొగలాంటి నిన్ను మోస్తూ*
*అంతటా నేనే అంటావ్?"*
అంటూ మనిషిని ప్రశ్నిస్తూ
*"నిజమైన ప్రపంచం లోపలెక్కడో ఉంది*
*తడితడిగా జీవించే వనరులన్నీ పోగేసి*

# సామాజిక వేదనల ధిక్కారపత్రం 'ఇదీ వరస'

అనంత కాలగమనాన్ని మార్మికంగా, సముద్రంలాంటి మౌనాన్ని తాత్త్వికంగా, చూపుడువేలు దిశగా నడిచే సమాజం కావాలని, ఆకలితో ఉన్న వాడికి పట్టెడన్నం పెట్టడమే మానవత్వ భావనగా, జ్ఞాపకాల తలపోతలో భావుకుడిగా కవితాలోకాన్ని సృజించాడు బుర్రా లక్ష్మీనారాయణ. గత కొన్నేళ్ళుగా రాస్తున్న కవితలన్ని గుదిగుచ్చి 'ఇదీ వరస' పేరుతో శతాధిక కవితల సంపుటంగా పాఠకుల ముందుకొచ్చాడు.

"కాలాన్ని కేవలం క్షణాలలో కొలవకు
*పరుగే దాని సంకేతం*
*చివరకు మనిషి మనుగడే కాలమంటే!"*

లక్ష్మీనారాయణ కవిత్వం ఎక్కువగా కాలం చుట్టూతే తిరుగుతుంది. ఎంతగా అంటే అనేక మార్లు 'కాలం' అనే పదం ఈ సంపుటిలో కనిపిస్తుంది. దీనివల్ల కవి మానసిక వాతావరణం అర్థమవుతుంది. మనిషి ఉనికి, మనిషి మనుగడే కాలమంటూ కవిత్వ నిర్వచనమిస్తాడు.

*" 'మౌనా'నికర్థం సముద్రాన్నడిగి తెలుసుకోవాలెవరైనా*
*అన్వయించుకుంటే అంతా సరి*

*అతిశయించుకుంటే ...సరేసరి"* కవిదృష్టిలో మౌనమనేది సముద్రమంత విశాలమైనది. గంభీరమైనది. ఆ మౌనసాగరంలోనే అనేకానేక జ్ఞాపకాలను ప్రోది చేసుకున్నాడు. ఆ జ్ఞాపకాలను కూడా మౌనంగానే తలుస్తున్నాడు. అసలు శబ్దం కూడా మౌనంలో ఒక భాగమనే తలుస్తున్నాడు. అందుకే 'మౌనశబ్దం', 'మౌననాదాలు' అంటున్నాడు. *"మౌనంగా ఉండటమంటే/ప్రశ్నలేవీ లేని యీక్విలిబ్రియమ్ స్థితి కానేకాదు"* మౌనం చైతన్యరహితం కాదని, అంతర్లోకాల్లోని

అలజడులకు రూపమని, మౌనం దాల్చిన ప్రతీసారీ మనిషి పదునెక్కుతాడని అంటున్నాడు. అసలు ఈ సంపుటినిండా లక్ష్మీనారాయణ మౌనతపస్సే చేశాడు. 'మౌనం', 'నిశ్శబ్దం' పదాలు దాదాపుగా 74 సార్లు పునరుక్తమయింది ఈ కవితా వాక్యాల్లో.

*"కూడళ్ళలో చూపుడువేలికి కట్టిన*
*దుఃఖాన్ని సృజించగలమా అసలు"*

రెండేరెండు కవితాపంక్తుల్లో అణచివేతకు గురైన జాతుల ఆవేదనను, దుఃఖాన్ని పాఠకుల గుండెకు చేరవేశాడు కవి. కేవలం ఆవేదనే చేరవేయకుండా

*"భుజాలున్నవి తడుముకునేందుకు కానేకాదు*
*వర్తమానాన్ని భద్రంగా తర్జుమా చేయడానికేనంటే*
*అలా ఉలిక్కిపడతావెందుకూ*
*ప్రశ్నావసరం లేని క్రియలో కొరవడినది చూపుడు వేలే"*

అంటూ అంబేడ్కర్ కోరుకున్న సమాజం రావాలని, సమాజం ఆ చూపుడు వేలు దిశగా ప్రయాణం సాగించాలని కోరుకుంటున్నాడు. అందుకే ఆరు సార్లు చూపుడు వేలెత్తాడు కవి ఈ పుస్తకంలో.

*"మిడిసిపడే మేడిపండు వ్యవస్థలో*
*మనిషిగా నేను కన్నీటికణమై ససిపోయాను"* అని వాపోతాడు.

పక్కవాడిని పలకరించలేని బతుకు ఫోబియా గురించి మాట్లాడుతూ

*"సమూహంలోంచి విడివడ్డం*
*నేరమే అయితే నేరస్థుడు కాని వాడెవ్వడు*
*అదే నేరం అయితే నువ్వే మొదటి నేరస్థుడివి"*

అని సమాజ జీవితంలోని ద్వంద్వ వైఖరిని ఖండిస్తాడు. నేను, మేము కాదు మనమనే భావనతో మనుషులంతా మమేకం కావాలన్న ఆశ లక్ష్మీనారాయణ కవిత్వం నిండా కనిపిస్తుంది.

లక్ష్మీనారాయణ కవిత్వంలో కనిపించే మరో ముఖ్యమైన అంశం 'ఆకలి'. *"జీవితమంటే జిలుగువెలుగుల/రవ్వలజడి కాకున్నా/గుండెగొంతులో సతతం సలిపే/*

# 'ప్రపంచీకరోనా' ఎన్. గోపి ఆర్కైవ్స్ కవిత్వం

ప్రపంచీకరణ భూతం ఎలా ఐతే ప్రపంచదేశాలను గుప్పిట్లో పెట్టుకొని మానవ జీవితాల్ని శాసిస్తుందో... ప్రపంచీకరణ వల్ల ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిన నేటి కాలంలో పుట్టిన కరోనా మహమ్మారి కూడా అలాగే నేడు మానవాళికి పెనుముప్పుగా మారింది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అన్ని దేశాలను, పేద గొప్ప భేదభావం లేకుండా ప్రతి మనిషిని భయవిహ్వాలుణ్ణి చేసింది. ఈ సూక్ష్మక్రిమి ప్రపంచీకరణ దుష్ఫలితమే. అందుకే డా. ఎన్.గోపి ఈ కరోనా కాలంలో తనలో కలిగిన స్పందనలకు కవితారూపం ఇస్తూ, ఆ కవితలన్ని ఒక సంపుటిగా తెస్తూ విస్తృతార్థంలో, విశేషార్థంలో 'ప్రపంచీకరోనా' అన్న నామకరణం చేశారు. కరోనా అంటే కిరీటమని ఓ అర్థం. ప్రపంచాన్ని ఓ నియంతలా భయపెడ్తోందన్న అర్థంలో ప్రపంచీకరోనా అని అన్నా...ప్రపంచీకరణ చేదుఫలాలే ప్రపంచీకరోనా అన్న గూడార్థమూ ఉంది.

ఈ కరోనా మహమ్మారి మానవాళికి 'లాక్‌డౌన్' అనే కొత్త జీవితాన్ని పరిచయం చేసింది. కరోనా వల్ల కవి నివసిస్తున్న తెలంగాణ ప్రాంతంలో 44 రోజుల పాటు లాక్‌డౌన్ విధించబడింది. ఆ 'లాక్‌డౌన్' అనే కొత్త జీవితాన్ని ఎలా అనుభవించాల్సి వచ్చిందో, ఆ పరిమిత కాలంలోని సంఘర్షణకు, ఉద్వేగానికి, సమాజ సంవేదనలకు అక్షరరూపం 'ప్రపంచీకరోనా'. ఈ సంపుటిలో కవి తన ముందుమాటలో కవితల్ని 'ఆర్కైవ్' కవిత్వం అన్నారు. భవిష్యత్తులో గతాన్ని తవ్వినప్పుడు ఈ మహమ్మారి తాలూకు స్టాటిస్టిక్స్ మాత్రమే దొరకొచ్చు. మానవ జీవితపు ఛాయలు దొరకకపోవచ్చు. అలాంటి సమయంలో ఇలాంటి సృజనాత్మక సాహిత్య రచనల్లో మాత్రమే సంవేదనాత్మక జీవన చిత్రణ కనబడుతుంది. ఆ కోవలో ఈ సంపుటి ముందువరసలో ఉంటుంది.

ఈ లాక్‌డౌన్ మనిషి తనను తాను తరచి చూసుకోవడానికి, కొండకచో పక్కవారి గురించి కూడా ఆలోచించడానికి సమయాన్ని కలిగించింది. కవి కూడా లాక్‌డౌన్ జీవితం తనని తాను తవ్వుకోవటానికి, మనోప్రపంచంలోంచి లోకాన్ని చూడటానికి పనికొచ్చింది అంటున్నారు.

*"నేనేమైనా ఫరవాలేదు*
*ఎంతో జీవితం చూశాను*
*నా చుట్టూ ఉన్నవాళ్ళు బాగుండాలి"*

మహమ్మారి కరోనా భయవిహ్వలతలోంచి కూడా లోకంలో అందరూ బాగుండాలనే అపూర్వచైతన్యాన్ని ప్రదర్శిస్తున్నాడు కవి.

*"ప్రపంచమంతా/భయంముద్దగా మారిపోయింది*
*ఇప్పుడు ఏ కష్టమైనా/కరోనా ముందు*
*కనిష్టంగా కుచించుకుపోయింది"*

ఇంతటి భయంలో కూడా కవిత్వమే ధైర్యమంటున్నాడు కవి. కవిత్వాన్నే నిబ్బరగీతంగా మలచుకుంటానంటున్నాడు. కవి జీవితంలోని, సమాజంలోని విభిన్న పార్శ్వాలను స్పృశిస్తూ కవితలల్లినా వాటన్నింటి వెనక ప్రధానంగా ఆర్తగుణమే(ఆర్ద్రతే) కనిపిస్తుంది.

లాక్‌డౌన్ జీవితం సమాజంలో వైద్యులు, రక్షకభటులు, పారిశుద్ధ్య కార్మికుల ప్రాధాన్యతని, సేవలని అందరికి తెలిసేలా చేసింది. కవి కూడా ఈ సంపుటిలో వైద్యుల్ని, వైద్యసిబ్బందిని పదేపదే స్మరించాడు. వారికి కృతజ్ఞతతో వందనాలు సమర్పించాడు.

*"దేవుడే ముఖం తప్పిస్తున్న వేళ/కర్తవ్యాన్ని/రక్షణకవచంగా ధరించిన/అపర భగవంతుడతడు"*

*"నిన్నటిదాకా/అది వృత్తిధర్మమే కావచ్చు/ఇప్పుడు మానవ ప్రవృత్తి/జాగృతమైన సిద్ధుడతడు"*

*"డాక్టర్లపైన కోపమెద్దు / నర్సుతల్లులను అదిలించొద్దు / ప్రాణాలను / తృణాలను చేసుకొని వృత్తిధర్మాన్ని/వత్తిలా వెలిగిస్తున్న తేజోమూర్తులు వారు"*

*"చేతుల్నే కాదు / మనసుల్నీ కడుక్కొని / మరోసారి మరోసారి మరోసారి / ఆ మానవోత్తమునికి నమస్కరిద్దాం"*

# మనస్సును ఉత్తేజితం చేసే కవిత్వ శ్వాస 'కొత్త వేకువ'

స్త్రీ తన జీవితంలో బిడ్డగా, భార్యగా, తల్లిగా ఎన్నో రూపాలెత్తుతుంది. బాధ్యతల్ని భుజాలకెత్తుకుంటుంది. పద్మావతి రాంభక్త కూడా ఇలాంటి ప్రయాణాన్ని కొనసాగిస్తూనే ఇప్పుడు కవయిత్రిగా కొత్త జన్మనెత్తి అంతే బాధ్యతగా కవిత్వం రాస్తున్నారు. స్త్రీకి సహజాతిసహజంగా ఉండే కోమలత్వం ఈమె కవితలోనూ దర్శనమిస్తుంది. అంతే కాదు, అవసరమైతే ఆగ్రహమూ ప్రకటిస్తుంది. ఆచరణ లేని ఆదర్శాలు వల్లించకుండా, తన మనసు ఏ విషయం మీద ఎలా స్పందించిందో అలానే రాసింది. ఎక్కడా వస్తుపరిధిని దాటని సంయమనం, నిజాయితీ పద్మావతి కవిత్వంలో కనిపిస్తుంది.

*"సమాజపు కోణాలన్నిటినీ నెమ్మదిగా పరిశీలిస్తూ/నన్ను నేను అద్దంలో చూసుకున్నట్టే ఉంటుంది/నాలోని మనిషి మరింత విశాలమై/ప్రపంచమంతా విస్తరించినట్టే అనిపిస్తుంది"*

పద్మావతి కవిత్వాన్ని, జీవితాన్ని, సమాజాన్ని నిశితంగా చదువుతున్నారని తెలుస్తుంది. కవిత్వంపై తనకో సమగ్ర అవగాహన ఉందని అర్థమవుతుంది. అందుకే తన మనసు అట్టడుగుపొరల్లో ఎన్నో ఏళ్ళుగా దాగి ఉన్న ఆలోచనల్ని, ఆవేదనల్ని కవిత్వపుచేదతో పైకి లాగింది. 'కొత్తవేకువ'గా మనకందించింది. 63 కవితల సంపుటిది.

రైతుజీవితం, వలస, జాలరి జీవితం, సైనికుడు, సేల్స్‌గాళ్, సాంకేతికత దుష్ప్రభావం మొదలైన సామాజిక అంశాలను... స్నేహం, కవిత్వం, నోస్టాల్జియా లాంటి భావుక విషయాలను కవిత్వీకరించినా పద్మావతి ఎక్కువగా జీవన సంఘర్షణ, జీవన వికాసం గురించే కవితలు రాశారు. ఆ తరువాత స్త్రీల మీద రాసిన కవితలు ఎక్కువగా కనిపిస్తాయి. స్త్రీ కోరుకునే అసలైన జీవనసహచర్యాన్ని,

జీవనమధురిమల్ని బలంగా చెప్పారు పద్మావతి తన సంపుటిలో. కొన్నిసార్లు స్త్రీ ఆవేదనని 'విషాదగీతం'గానూ ఆలపించింది. స్త్రీ మనసుతో సంబంధం లేకుండా కేవలం ఆమె తనువునే కాంక్షించి, ఆమెనొక ఆటబొమ్మగా, శృంగారవస్తువుగా భావించే పురుషుడిపై అక్షరాగ్రహం ప్రకటించింది.

*"నీకు నా దేహమొక క్రీడాస్థలం*
*ఎప్పుడుపడితే అప్పుడు*
*నా ప్రమేయం లేకుండానే ఆడుకుని*
*నువ్వు మాత్రమే గెలిచి*
*విజయగర్వంతో*
*నీ నుదుటున మెరిసే*
*చెమటచుక్కలను తుడుచుకుంటూ*
*తృప్తిగా ఠీవిగా నడిచిపోతావు*
*నేను నా విరిగిపడిన ముక్కలను ఏరుకుంటూ*
*నా సలపరించే పచ్చిబాలింత అవయవాలను*
*పోగుజేసుకుంటూ*
*రహస్యంగా కన్నీళ్ళు తుడుచుకుంటాను"*

పఠిత కళ్ళుచెమ్మగిల్లజేయగలిగే ఇలాంటి పంక్తులెన్నో రాసినా ఎక్కడా పురుషద్వేషిత వ్యాఖ్యలు చేయకుండా ధర్మాగ్రహాన్నే ప్రకటించింది. థాంక్‌లెస్ జాబ్‌గా పరిగణింపబడే గృహిణి ఆవేదనను, తాను కోరుకునే కాసింత ప్రేమను, గుర్తింపును 'ఒకసారి జ్వరమొస్తే బాగుండును' అంటుంది కవయిత్రి. కేవలం గృహిణిగానే కాదు స్త్రీ ఎదుర్కొనే విభిన్న సమస్యలను స్పృశించింది. ఆ కోవలో పఠిత చదివితీరాల్సిన కవిత 'బాడీషేమింగ్'. ఆవేదన, ఆగ్రహం రెండూ మిళితమైన కవిత ఇది.

*"ఎప్పుడైనా మా గుండెగదిలో/నమస్కరించగలిగేంత ఆత్మగౌరవపు దివ్వెను/దర్శించగలిగారా... బాడీషేమింగుల దుర్గంధపూరిత వ్యాఖ్యలు చెవినపడితే/మీ నాలుకలను తెగ్గోసి కాకులకు గద్దలకు ఆహారంగా వేస్తాం జాగ్రత్త".* స్త్రీలోని ఆత్మగౌరవాన్ని దర్శించలేని సంస్కారహీనుల్ని, వయసుతో పాటు శరీర రూపురేఖలు మారుతాయన్న కనీసజ్ఞానం లేకుండా ఎగతాళి చేసే వారిని ఆగ్రహంతో, ఆవేదనతో దునుమాడే వాక్యాలివి.

# బాధితుడి హృదయావిష్కరణే నస్రీన్ 'జఖ్మి'

ముస్లింవాద సాహిత్యం రాస్తున్న కొత్తతరం కవయిత్రుల్లో నస్రీన్‌ఖాన్ ఒకరు. ముస్లింల, ముస్లిం స్త్రీల తరపున మాట్లాడే మరో కొత్త, గట్టి కంఠస్వరం నస్రీన్. మైనారిటీ ముస్లింల సంఘర్షణ, వారి వెనకబాటుతనం, వారు ఎదుర్కొంటున్న సామాజికదాడులు చూసి చలించిన మనసు వేదనకు కవితారూపమే నస్రీన్ తాజా కవితాసంపుటి 'జఖ్మి'. పైకి ముస్లిం అస్తిత్వవాద సాహిత్యంగా కనబడుతున్నా ఈ సంపుటిలో సగభాగం స్త్రీవాద సాహిత్యం చోటుచేసుకుంది. ఐనా కూడా కవితలన్ని సార్వజనీనతను పొదువుకొని పాఠకులందరు కవితల్లోని ఆర్ద్రతను తమదిగా భావించేలా చేస్తాయి. అదే ఈ కవయిత్రి ప్రతిభ, పరిణతి. పైకి ఈ కవితలన్ని ముస్లింల కష్టాలు, ముస్లిం స్త్రీల బాధలకు అక్షరరూపంలా కనిపిస్తున్నా...ఇవి ప్రతి బాధితుడి తరపున వకాల్తా పుచ్చుకుని రాసిన కవితల్లా గోచరిస్తాయి. అలా గాయపడ్డ ప్రతి బాధితుడి హృదయావిష్కరణే ఈ 'జఖ్మి'.

ఈ పుస్తకానికి డా. షాజహానా ముందుమాట రాస్తూ "ఇవి అందరికి కవితలుగా అనిపిస్తున్నాయేమో కానీ ఇవి ముస్లింల, అంటే మీ తోటి మనుషుల ఆత్మఘోష. వాళ్ళ కన్నీళ్ళకు అనువాదం. వాళ్ళ రంగు వెలిసిన జీవితాలకు చిత్రిక పట్టిన అక్షరాలు" అన్నారు. నస్రీన్ అక్షరాలు నిజంగానే వాళ్ళ కన్నీళ్ళను, జీవితాలను అనువదించగలిగాయి.

బలమైన ప్రతీకలతో గాఢమైన విషయాలను సాంద్రంగా చెప్పడమెలానో నస్రీన్‌కి తెలుసు. ఉదాహరణకి మొదటి కవిత "అమ్మీ'వ జయతే'లో 'గడియారపు ముళ్ళలాంటి అమ్మీలు' అన్న ప్రతీకతో కవితలో చెప్పదల్చుకున్న విషయాన్ని మనకు ముందే రూపుకట్టిస్తుంది. గడియారం ముళ్ళది నిస్సారమైన, అలుపెరగని ప్రయాణం. అలాంటి గడియారం ముళ్ళతో అమ్మీ జీవనయానాన్ని పోల్చి

చెప్పడంతోనే పఠిత ఆ కవితలోకి ఆర్ద్రంగా తొంగిచూస్తాడు. పైకి కవయిత్రి తమ అమ్మ గురించి చెప్తున్నట్లున్నా ఇది ఎందరో అమ్మలకు సంబంధించిన అంశమే. అలాగే *"ప్రపంచంపై కన్నెత్తగలిగితే గోర్కీ అమ్మను తలపించగలదు"* అన్న వాక్యంతో కవితకు విశ్వ జనీనతను ఆపాదించింది. ఇంకో కవితలో తనని తాను కోల్పోయిన ఒక స్త్రీ అంతరంగ అస్తిత్వ ఆవేదనను *"రూహ్ (ఆత్మ) లేని నేనులా"* అంటుంది.

పురుషాధిక్య ప్రపంచంలో స్త్రీకి స్వయంనిర్ణయాధికారం చాలా తక్కువ. ముఖ్యంగా కుటుంబ విషయాల్లో మరీ తక్కువ. తొమ్మిది నెలలు కడుపులో మోసి కన్న తన సంతానం విషయంలో కూడా ఒక నిర్ణయం తీసుకోలేని స్త్రీ నిస్సహాయ స్థితిని సూటిగా, పఠిత మనసుకు గుచ్చుకునేలా తల్లడిల్లిన గుండెతో నస్రీన్ ప్రశ్నించిన తీరుని చూడండి.

*"నీలోని ఒకే ఒక్క చుక్క నను బందీనీ చేసేసిందా?*
*బిందువు చిన్నదే*
*నేను నాలోనే ప్రాణప్రతిష్ట చేశాను*
*రక్తమాంసాలు అందించాను*
*నా శ్వాస ప్రవహింపజేశాను*
*ఎన్నింటినో త్యాగం చేసి తొమ్మిది నెలలు*
*కడుపులో దాచుకున్నది నీ ప్రతిరూపమేనంటే*
*ఇంతకు మించిన న్యాయాన్ని ఈ లోకం నుంచి ఆశించొచ్చా?"*

నస్రీన్ ముస్లిం సమాజంలోని స్త్రీల వెతలను దగ్గరనుండి చూసింది. అక్కడ స్త్రీలపై ఉండే ఆంక్షలు, చూపే వివక్షకు కలతచెందింది. ఆ కల్లోల మనసుతోనే కలంపట్టింది. కవిత్వం రాసింది. ఇష్టప్రకారం వస్త్రాలు ధరించే హక్కు ప్రతీ ఒక్కరికీ ఉంటుంది. కానీ బురఖానే తప్పనిసరిగా ధరించాలన్న ఆంక్షని నస్రీన్ ఇక్కడ ప్రశ్నిస్తుంది. అయితే ఇక్కడ ప్రశ్న కేవలం ఇష్టానికి సంబంధించిందే కాదు అంతకు మించి ముస్లిం స్త్రీ ఆరోగ్యం గురించి, ఆత్మవిశ్వాసం గురించి.

*"విటమిన్ డి లోటంటూ డాక్టర్లు అరిచి గీపెట్టినా మా/మగవారికిష్టం లేనిదే సూర్యుడికైనా ముఖం చూపం/చూపాలొచ్చినా బురఖాల మాటునే"*

*"వెన్ను నిటారు చేసుకుని/మనోనేత్రంతో ప్రపంచాన్ని చూడాల్సిన/యవ్వనాన్ని*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Paravartanam**

* * *